సంపుటి :02 సంచిక :221 పేజీలు :06
వెల ₹5
అక్షర దర్బార్
www.aksharadarbar.com
Voice of the people
బుధవారం 29, సెప్టెంబర్ 2025

మొంథా తుఫాను ప్రభావం ఉమ్మడి వరంగల్ జిల్లాను అతలాకుతలం చేసింది. వాతావరణశాఖ వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేయగా, ఈ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. జనగామ జిల్లాలోనూ వర్షప్రభావం తీవ్రంగా ఉంది. ఏజెన్సీలోని వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాల్లోని ఆవాసాల్లోకి వరద నీరు చేరింది. మహబూబాబాద్‌లో కుంభవృష్టి కారణంగా రైల్వే ట్రాకులపైకి వరద నీరు చేరింది. ఫలితంగా గోల్కొండ, కోణార్క్, కృష్ణా ఎక్స్‌ప్రెస్ రైళ్ల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. వరంగల్, హనుమకొండ నగరాల్లోని లోతట్టు ప్రాంతాలు, ముఖ్యంగా రైల్వే అండర్ బ్రిడ్జిలు పూర్తిగా జలమయమయ్యాయి. వర్ష తీవ్రతకు పరకాలలోని యాగశాల ప్రహరీ కూలింది. పలుచోట్ల ఇళ్లలోకి వరద చేరింది. తుఫాను అప్రమత్తతపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క వేర్వేరుగా సమీక్షలు నిర్వహించారు. ముంపు ప్రాంతాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు.

– అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

02






- నీటమునిగిన వరంగల్ మహానగరం
- డోర్నకల్‌లో నిలిచిన గోల్కొండ, కోణార్క్, కృష్ణా రైళ్లు
- రహదారులపైకి ప్రవాహం.. నిలిచిన వాహన రాకపోకలు
- సిటీ అతలాకుతలం.. స్తంభించిన జన జీవనం
- గుండ్రాతిమడుగు పెద్ద చెరువు కట్టకు బుంగ
- కళ్లెడలో అత్యధికంగా 36.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు

ఉమ్మడి జిల్లాపై తుఫాను ప్రభావం

మానుకోట, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో కుండపోత

# మొంథా.. గడగడ !

## అప్రమత్తంగా ఉండాలి



- వర్షాల దృష్ట్యా ప్రజలు, అధికారులకు మంత్రి కొండా సురేఖ సూచన
- రైతులు నష్టపోకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు

04


## రేపు విద్య సంస్థలకు సెలవు

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

02



## అత్యవసర సేవలకు కంట్రోల్ రూమ్



- జిల్లా ప్రజలకు అందుబాటులో 24/7 కంట్రోల్ రూమ్ సేవలు
- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

05



# 51 మంది మావోయిస్టుల లొంగుబాటు

- వీరిలో తొమ్మిది మంది మహిళలు
- మొత్తంగా 20 మంది తలలపై రూ.66 లక్షల రివార్డు
- ధ్రువీకరించిన ఛత్తీస్‌గఢ్ పోలీసులు

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో బుధవారం 51 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో తొమ్మి ది మంది మహిళలు ఉన్నారు. మొత్తంగా వీరిలో 20 మందిపై రూ.66 లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కల్పిస్తున్న పునరావాస పథకాలకు ఆకర్షితులై మావోయిస్టులు జన జీవన స్రవంతిలోకి వస్తున్నారని బీజాపూర్ ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు. మిగిలిన మావోయిస్టుల కూడా వెంటనే పోలీసుల ఎదుట లొంగిపోవాలని పిలుపునిచ్చారు.

– అక్షరదర్బార్, బీజాపూర్

04

# రేపు విద్యా సంస్థలకు సెలవు

అక్షరదర్బార్, వరంగల్: మోంథా తుఫాను కారణంగా జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపద్యంలో అన్ని యాజమాన్యాల పాఠశాలలకు ఈ నెల 30న గురువారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలకు సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటనలో తెలిపారు. ఈ అత్యవసర సమాచారాన్ని తమ పరిధిలోని విద్యా సంస్థల విద్యార్థులకు, పేరెంట్స్ కు తెలియజేసి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.











# మొంథా గడగడ!

## ఉమ్మడి జిల్లాపై తుఫాను ప్రభావం

- మానుకోట, భూపాలపల్లి జిల్లాల్లో కుండపోత
- డోర్నకల్‌లో నిలిచిన గోల్కొండ, కోణార్క్, కృష్ణా రైళ్లు
- ఏజెన్సీలో పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు
- రహదారులపైకి ప్రవాహం.. నిలిచిన వాహన రాకపోకలు
- వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షాలు
- మహానగరం అతలాకుతలం.. స్తంభించిన జన జీవనం

అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి: బందగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్రమైన మొంథా తుపానుగా మారింది. తుఫాను ప్రభావం ఉమ్మడి వరంగల్ జిల్లాల పరిధిలోనూ ఉంది. ఫలితంగా ఇక్కడ భారీ వర్షాలు కురుస్తున్నాయి. మంగళవారం రాత్రి మొదలైన వర్షం ఏకధాటిగా కురుస్తూనే ఉంది. వర్ష ప్రభావంతో పలు ప్రాంతాల్లో ఉమ్మడి జిల్లాలో జనజీవనం స్తంభించింది. రాష్ట్రంలో మొత్తం 16 జిల్లాలకు ఫ్లాష్ ఫ్లడ్ ముప్పు ఉందని వాతావరణ శాఖ హెచ్చరించగా, ఈ జాబితాలో ఉమ్మడి వరంగల్ పరిధిలోని వరంగల్, హనుమకొండ, జనగామ, మహబూబాబాద్ జిల్లాలు ఉన్నాయి. వర్ష తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్ జిల్లాలకు వాతావరణశాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో ఇప్పటికే వర్షపాతం 10 సెం.మీ. దాటింది, 20 సెం.మీ. వరకు వర్షం కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటూ ఆ జిల్లాకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.

### - మహబూబాద్ జిల్లాలో..

మహబూబాబాద్ జిల్లాలో తుపాను ప్రభావం అత్యధికంగా కనిపిస్తోంది. డోర్నకల్ రైల్వేస్టేషన్ వద్ద పట్టాల పైనుంచి వరద నీరు ప్రవహించడంతో రైళ్ల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీని ఫలితంగా గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌ను డోర్నకల్‌లో, కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌ను మహబూబాబాద్‌లో అధికారులు నిలిపివేశారు. ముఖ్యంగా, కృష్ణా ఎక్స్‌ప్రెస్ మహబూబాబాద్ రైల్వేస్టేషన్‌లో ఏకంగా నాలుగున్నర గంటలపాటు ఆగిపోయింది, రైల్వే ట్రాక్‌పై వరద నీరు చేరడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీనిని దృష్టిలో ఉంచుకుని అధికారులు కృష్ణా ఎక్స్‌ప్రెస్‌ను తిరిగి వరంగల్‌కు పంపించేశారు. కాజీపేట– విజయవాడ మార్గంలోనూ రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మహబూబాబాద్ జిల్లాలోని గార్ల, బయ్యారం, ఇనుగుర్తి, కేసముద్రం, తొర్రూరు, పెద్దవంగర మండలాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.

### - సీఎం ఉన్నత స్థాయి సమీక్ష

తుపాను అప్రమత్తతపై సమీక్షించేందుకు హైదరాబాద్ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో ఎక్కువగా ఉన్న ప్రభావంతో పాటు, హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లోనూ అప్రమత్తంగా ఉండాలని అన్ని శాఖల అధికారులను ఆయన ఆదేశించారు. ముఖ్యంగా వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సహాయక శిబిరాలకు తరలించాలని సూచించారు. రైళ్లు నిలిచిపోవడం తో ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ నష్టం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అత్యధిక ప్రభావం ఉన్న జిల్లాల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సమన్వయం చేసుకోవాలని, రిజర్వాయర్లు, చెరువుల నీటిమట్టాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని నీటి పారుదల అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

### - వరంగల్, హనుమకొండ జిల్లాల్లో..

వరంగల్, హనుమకొండ జిల్లాల్లో లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి. వరంగల్‌లో రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద, శివనగర్ రోడ్డుపై భారీగా నీరు నిల్వడంతో కాలనీవాసులు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. హనుమకొండ బస్టాండ్, కాజీపేటలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. హసన్‌పర్తి, రామ్‌నగర్‌లో ఇళ్లు, ప్రభుత్వ కార్యాలయాల్లోకి సైతం వర్షపు నీరు చేరింది. హనుమకొండ జిల్లాలోని పరకాలలో శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కార్తిక మహారుద్ర యాగానికి వేసిన యాగశాల భారీ వర్షం, ఈదురుగాలుల ధాటికి కూలిపోయింది. తుపాను ప్రభావం తీవ్రంగా ఉన్నందున మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు.

### - మంత్రి సీతక్క టెలీ కాన్ఫరెన్స్

మంత్రి సీతక్క కూడా మహబూబాబాద్, ములుగు జిల్లాల అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అధికారులు పరిస్థితులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అత్యవసర చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. తుపాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు ప్రభుత్వ సూచనలు పాటించాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని కోరారు. రైళ్లు నిలిచిపోయినందున ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచనలు జారీ చేశారు.








## అయ్యో పాపం రైతన్న..

- భారీ వర్షాలతో నీటమునిగిన పంటలు
- ఆందోళనలో అన్నదాతలు

అక్షర దర్బార్, శాయంపేట: మోంథా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న అకాల వర్షాలు రైతుల కంట కునుకు లేకుండా చేస్తున్నాయి. చేతికొచ్చే దశలో ఉన్న వరి, పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. పంటలు నేలకొరిగిపోవడంతో "అయ్యో పాపం రైతన్న" అనే పరిస్థితి నెలకొంది. అప్పులు చేసి సాగు చేసిన పంట పెట్టుబడి కూడా రాకుండా నష్టపోవడంతో రైతులు తీవ్రంగా మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. కుటుంబ పోషణ భారంగా మారిన ఈ సమయంలో ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలి అని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# భారీ వర్షానికి కూలిన యాగశాల



## తుఫాన్ కు కూలిన యాగశాల

అక్షర దర్బార్, పరకాల: పరకాల పట్టణంలో శ్రీ కుంకుమేశ్వర ఆలయ పరిధిలో నవంబర్ 3న మహా రుద్ర యాగం నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన యాగశాల బుధవారం కురిసిన భారీ వర్షంతో కుప్పకూలింది. గత 10 రోజులుగా యాగ కమిటీ నిర్విరామంగా పర్యవేక్షిస్తూ యాగశాల పనులను, యజ్ఞకుండలను నిర్మాణం పూర్తి చేస్తున్న తరుణంలో ఇలాంటి సంఘటన జరగడంతో భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## యాగాన్ని మరో తేదీన నిర్వహిస్తాం

మొంథా తుఫానుతో భారీ వర్షాలతో యాగం చేసేందుకు అనుకూల పరిస్థితులు లేకపోవడంతో మహా రుద్ర యాగాన్ని నవంబర్ 3న కాకుండా పరిస్థితులు అనుకూలించాక కార్తీక మాసంలోనే మరో తేదీని ప్రకటిస్తామని మహా రుద్ర యాగ కమిటీ అధ్యక్షుడు ఎర్ర లక్ష్మన్న ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కొలుగూరి రాజేశ్వరరావు, ఆలయ అర్చకుడు కోమాళ్ళపల్లి సంపత్ శర్మ, మహా రుద్రయాగ కమిటీ, ఆలయ కమిటీ పాల్గొన్నారు.



# అజహరుద్దీన్ కు మంత్రి పదవి



- మైనార్టీ వర్గానికి ప్రాధాన్యమిస్తూ కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం
- మరో ఇద్దరికీ మంత్రి పదవులు
- ఎల్లుండి ప్రమాణ స్వీకారం?

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో భాగంగా మాజీ క్రికెటర్, కాంగ్రెస్ నేత మహ్మద్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి లభించింది. శుక్రవారం జరగనున్న రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ కార్యక్రమంలో అజహరుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ కీలక నిర్ణయానికి ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లుగా సమాచారం. రాష్ట్ర మంత్రివర్గంలో ప్రస్తుతం 15 మంది మంత్రులు ఉండగా, మరో ముగ్గురికి చోటు కల్పించే అవకాశం ఉంది. ఈ విస్తరణలో భాగంగా, ముఖ్యంగా ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన అజహరుద్దీన్‌కు మాత్రమే మంత్రి పదవి ఇవ్వాలని అధిష్ఠానం నిర్ణయించినట్లుగా తెలుస్తోంది.

### - ముస్లిం వర్గానికి ప్రాధాన్యం

ముస్లిం మైనార్టీ వర్గానికి కేబినెట్‌లో ప్రాతినిధ్యం కల్పించాలనే పార్టీ యొక్క ఆకాంక్ష. రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ జరిగిన ప్రతిసారీ ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండే సంప్రదాయం ఉంది. అయితే, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసిన మైనార్టీ అభ్యర్థులు ఎవరూ గెలవకపోవడంతో, ఆ వర్గానికి కేబినెట్‌లో అవకాశం కల్పించడం సాధ్యపడలేదు. అందుకే, ఓటమిపాలైనప్పటికీ, మైనార్టీ వర్గానికి ఏదో విధంగా మంత్రివర్గంలో స్థానం కల్పించాలనే గట్టి ఆలోచనతో కాంగ్రెస్ అధిష్ఠానం అజారుద్దీన్‌ను ఎంపిక చేసింది. అజారుద్దీన్‌ను శాసన మండలికి నామినేట్ చేసే ప్రణాళిక ఉన్నప్పటికీ, తక్షణమే మంత్రివర్గంలోకి తీసుకోవాలని నిర్ణయించడం విశేషం.

### - శాసనమండలికి పంపించే అవకాశం

జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలైన అజారుద్దీన్‌కు, గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని కాంగ్రెస్ ఇప్పటికే నిర్ణయించింది. అయితే, ఈ ఎమ్మెల్సీ నియామకానికి గవర్నర్ ఆమోదం ఇంకా పెండింగ్‌లో ఉంది. ఈ నియామక ప్రక్రియ పూర్తికాకపోయినా, జరగబోయే మంత్రివర్గ విస్తరణలో అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం తెలిపింది. ఒకవేళ గవర్నర్ కోటాలో అవకాశం దక్కని పక్షంలో, మంత్రిగా ప్రమాణం చేసిన ఆరు నెలల్లోగా ఖాళీ కానున్న ఎమ్మెల్సీ స్థానాల ద్వారా ఆయన్ను శాసన మండలికి పంపే అవకాశముందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. మైనార్టీ వర్గానికి ప్రాధాన్యత ఇస్తూ, సాంకేతిక అంశాలను పక్కన పెట్టి, అజహరుద్దీన్‌కు మంత్రి పదవిని ఖరారు చేయడం జరిగింది. మిగిలిన రెండు మంత్రి పదవులు ఏయే సామాజిక వర్గానికి ఇవ్వాలనే అంశంపై కసరత్తు కొనసాగుతోంది.



# పారదర్శకంగా ధాన్యం కొనుగోలు చేయాలి

## : భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్, భూపాలపల్లి : జిల్లాలో ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు ఎఫ్.ఏ.క్యూ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో రెవెన్యూ, పౌర సరఫరాలు, వ్యవసాయ, సహకార, రవాణా శాఖల అధికారులతో పాటు రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సీజన్‌లో 44,396 హెక్టార్లలో వరి సాగు జరిగిందని, సుమారు 1.52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. గత అనుభవాలను పరిగణనలోకి తీసుకొని 204 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. నవంబర్ మొదటి వారం నుంచి కోతలు ప్రారంభం కానున్నందున కేంద్రాలు ఎత్తైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలని, సరిపడా గన్నిసంచులు, టర్పాలిన్‌లు, ఎలక్ట్రానిక్ కాంటాలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు తర్వాత 48 గంటల్లో రైతుల ఖాతాల్లోకి చెల్లింపులు జమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డీఎం రాములు, సహకార అధికారి వాలియానాయక్, వ్యవసాయ అధికారి బాబురావు, డీఆర్‌డీఓ బాలకృష్ణ, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## మున్సిపల్ కమిషనర్ కే. సుష్మ.




అక్షర దర్బార్, పరకాల: మొంథా తుఫాన్ ప్రభావం మరో మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అందించిన సూచనల మేరకు పురపాలక కార్యాలయం నుండి రెస్క్యూ టీమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని పరకాల మున్సిపల్ కమిషనర్ సుష్మ ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ పురపాలక ప్రజలు అత్యవసరం ఉంటే తప్ప బయటకు రావద్దని, విద్యుత్ తీగలకు, స్తంబాలకు, విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండాలని, భారీ వర్షంతో పాటు ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున చెట్ల క్రింది ఉండవద్దని, శిథిల వ్యవస్థలో గృహాలలో నివసించు వారు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా మున్సిపల్ కార్యాలయ టోల్ ఫ్రీ నెంబర్లు 9676166101, 7100537570, 9177557767, 955062997, 7386881788 కు సమాచారం అందించాలని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో భర్త మృతి

- భార్యకు తీవ్ర గాయాలు
- గిర్నిబావి సమీపంలో రెండు బైకులు ఢీ



అక్షర దర్బార్, దుగ్గొండి: వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం గిర్నిబావి శివారులో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి భర్త మృతి చెందగా, భార్య తీవ్రంగా గాయపడ్డారు. పీజీ తండాకు చెందిన లునావత్ రాజేందర్–రజిత దంపతులు నర్సంపేటకు వెళ్లి తిరిగి వస్తుండగా వినాయక మిల్లు దగ్గర మరో బైక్‌ను ఢీకొని చెట్టును తాకడంతో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో రాజేందర్ ఘటనా స్థలంలోనే మృతి చెందగా, భార్య రజితకు తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ రణధీర్ రెడ్డి తెలిపారు.

# పత్తి రైతు సంఘం గ్రామ కమిటీ ఎన్నికలు



అక్షర దర్బార్, చిట్యాల: చింతకుంట రామయ్యపల్లి గ్రామంలో పత్తి రైతుల సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుడిగాల సుమన్, కార్యదర్శిగా బురగాని రాజు సమ్మయ్య ఎన్నికయ్యారు. సమావేశంలో రాష్ట్ర కో–కన్వీనర్ చింతల రజనీకాంత్, కాటికే రాజు, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## : ఎస్సై రావుల రణధీర్ రెడ్డి



అక్షర దర్బార్, దుగ్గొండి: మొంథా తుఫాన్ ప్రభావంతో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దుగ్గొండి ఎస్సై రావుల రణధీర్ రెడ్డి సూచించారు. వర్షాలు, బలమైన గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్తలు పాటించాలి అన్నారు. వాగులు, చెరువులు, వంతెనల దగ్గరికి వెళ్లకూడదని, నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వ్యవసాయ పనులు, పశువుల కాపరులు వాగుల దగ్గరకి వెళ్లరాదని, గాలులు ఎక్కువగా ఉన్నప్పుడు చెట్ల క్రింద నిలబడకూడదని చెప్పారు. వృద్ధులు, చిన్నపిల్లలు సురక్షిత ప్రదేశాల్లో ఉండేలా చూడాలని సూచించారు. ప్రభుత్వ, పోలీసు శాఖల సూచనలను పాటిస్తూ పుకార్లను నమ్మవద్దని, అత్యవసరమైతే మాత్రమే బయటకు రావాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా పోలీసులను సంప్రదించాలని తెలిపారు.




# 51 మంది మావోయిస్టుల లొంగుబాటు

- వీరిలో తొమ్మిది మంది మహిళలు
- మొత్తంగా 20 మంది తలలపై రూ.66 లక్షల రివార్డు
- ధృవీకరించిన ఛత్తీస్‌గఢ్ పోలీసులు

అక్షరదర్బార్, బీజాపూర్: ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో బుధవారం 51 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో తొమ్మిది మంది మహిళలు ఉన్నారు. మొత్తంగా వీరిలో 20 మందిపై రూ.66 లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కల్పిస్తున్న పునరావాస పథకాలకు ఆకర్షితులై మావోయిస్టులు జన జీవన స్రవంతిలోకి వస్తున్నారని బీజాపూర్ ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు. మిగిలిన మావోయిస్టుల కూడా వెంటనే పోలీసుల ఎదుట లొంగిపోవాలని పిలుపునిచ్చారు. నక్సలిజాన్ని నిర్మూలించాలనే నిరంతర లక్ష్యంలో తాజా లొంగుబాటు ముఖ్యమైన ముందడుగు అని అభిప్రాయపడ్డారు. 2024లో ఇప్పటివరకు బీజాపూర్ జిల్లాలో మొత్తం 650 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారని, 196 మంది ఎన్‌కౌంటర్లలో హతమయ్యారని తెలిపారు.

**- కీలక సభ్యులు**

లొంగిపోయిన వారిలో పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్జీఏ) బెటాలియన్ సభ్యుడు ఒకరు, ఇదే కంపెనీ సభ్యులు ఐదుగురు, ఏరియా కమిటీలు, ప్లాటూన్‌కు చెందిన సభ్యులు ఏడుగురు, లోకల్ ఆర్గనైజేషన్ స్క్వాడ్ గ్రూప్‌కు చెందిన ముగ్గురు సభ్యులు, ఒక మిలీషియా ప్లాటూన్ కమాండర్, మిలీషియా ప్లాటూన్ సభ్యులు 14 మంది , దిగువ స్థాయి సభ్యులు 20 మంది ఉన్నారని ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ వివరించారు.



## నూతన వధూవరులను దీవించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

అక్షర దర్బార్ చిట్యాల : మండలంలోని జడల్ పేట గ్రామానికి చెందిన భోజ అన్నారెడ్డి-కవిత కుమార్తె వివాహ వేడుకలకు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హలో బీసీ.. చలో హైదరాబాద్



అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 1న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధనలో భాగంగా చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బహుజన సమాజ్ పార్టీ మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు చిరంజీవి మండల ఉపాధ్యక్షులు మనోజ్ తెలిపారు. బుధవారం మొగుళ్ళపల్లిలో వారు మాట్లాడుతూ బీసీ సోదరులంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మొగుళ్లపల్లి మండల ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిరంజీవి, మండల ఉపాధ్యక్షులు మనోజ్, రత్న భాస్కర్, నియోజకవర్గ ప్రెసిడెంట్ పుల్యాలభగత్, నియోజకవర్గ నాయకులు బొచ్చు తిరుపతి తదితరులు గ్రామ పౌరులు పాల్గొనడం జరిగింది.

# అప్రమత్తంగా ఉండాలి

- వర్షాల దృష్ట్యా ప్రజలు, అధికారులకు మంత్రి కొండా సురేఖ సూచన
- రైతులు నష్టపోకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు



అక్షరదర్బార్, వరంగల్: వాతావరణ శాఖ జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ చేసిన నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ రైతులు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. బుధవారం మంత్రి వరంగల్ క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులతో మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల రైతులకు నష్టం వాటిల్లకుండా వ్యవసాయ, మార్కెటింగ్, రెవిన్యూ, డీఆర్డీఓ సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అప్రమత్తంగా ఉంటూ అవసరమైతే లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. పునరావస కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేసి ప్రజలకు తరలించేలా పూర్తి సన్నదతో ఉండాలని అధికారులకు సూచించారు. జిల్లాల్లోని అన్ని చెరువులు నిండి ఉన్నందున, ఆయా లోతట్టు ప్రాంతాల్లో ముందస్తుగా పునరావస కేంద్రాలను సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా జిల్లా మండల అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ముఖ్యంగా తాసిల్దారులు, ఆశా వర్కర్లు, అంగన్వాడి వర్కర్లు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో తిరుగుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. జలమయమయ్య ప్రాంతాల్లో నిర్వాసితులైన ప్రజలకు భోజనం, వృద్ధులకు పండ్లు, పిల్లలకు ఓఆర్ఎస్ పాకెట్లు పంపిణీ చేయాలన్నారు.

**లోతట్టు ప్రాంతాల్లో తక్షణ చర్యలు**

చెరువులు నిండి వంకలన్నీ ఉధృతంగా ప్రవహించనున్న నేపథ్యంలో తాసిల్దార్లు, ఎంపీడీవోలు తమ మండల పరిధిలోని గ్రామాలు, లోతట్టు ప్రాంతాల్లో తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఉధృతంగా ప్రవహించే వాగుల వద్ద సంకేత బోర్డులు పెట్టాలన్నారు. అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలందించాలని కోరారు. జిల్లాలో ఎక్కడైనా వరద ఉధృతితో రోడ్లు తెగిపోయిన, ఉదృతంగా ప్రవహించిన ఆయా ప్రాంతాల్లో ఆ గ్రామ ప్రజలు వెళ్లవద్దని బ్యారికెడ్లు ఇతర పరికరాలు ఏర్పాటు చేసి ప్రమాదాల బారిన పడకుండా చూడాలన్నారు. వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయ్యే అవకాశం ఉంటుందని, దరిమిలా రోడ్డు రవాణా, విద్యుత్ సరఫరాలో అంతారం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా రెవెన్యూ, విద్యుత్, రోడ్ల భవనాల శాఖ అధికారులు సమన్వయంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు. మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ, గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు ఎప్పటికప్పుడు చేస్తూ క్లోరినేషన్ చేపట్టాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు వారి వారి పరిధిలోని చెరువులను నిత్యం పర్యవేక్షిస్తూ యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలన్నారు. ఏమైనా అత్యవసర పరిస్థితులను తన దృష్టికి గాని జిల్లా కలెక్టర్ల దృష్టికి గాని తీసుకురావాలని మంత్రి కొండా సురేఖ సూచించారు.

## మిత్రుడికి ఆర్థిక సాయం



అక్షర దర్బార్, పరకాల: నడికూడకు చెందిన గోనెల వెంకటేష్ ఇటీవల ప్రమాదవశాత్తు కరెంటు స్తంభం పైనుంచి జారిపడగా, తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నాడు. కాగా, నడికూడ జడ్పీహెచ్ఎస్ 2006-07 పదో తరగతి మిత్రులు తోటి స్నేహితుడు వెంకటేష్ కు రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో రంజిత్, ప్రశాంత్, రమేష్, సాయి, స్వామి రాజ్, శ్వేత, మమత, పావని తదితరులు పాల్గొన్నారు,

## బాధిత రైతులను ఆదుకోవాలి

**: బీజేపీనేత లడే శివ**



అక్షర దర్బార్, శాయంపేట: మండల వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో పత్తి, వరి, మొక్కజొన్న పంటలు తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నాయని బిజెపి జిల్లా యువ నాయకుడు లడే శివ తెలిపారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికందే దశలో నీటిపాలు కావడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని వాపోయారు. అధికారులు తక్షణమే పంట నష్టంపై సర్వే నిర్వహించి, నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్: మహిళల అక్రమ రవాణా, సైబర్ నేరాలపై భూపాలపల్లి షీ టీం మరియు భరోసా సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం తేజస్విని జూనియర్ కాలేజీలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ, మహిళలు లేదా విద్యార్థులు ఒంటరిగా ప్రయాణించే సమయంలో సమస్యలు ఎదురైతే షీ టీంను వెంటనే సంప్రదించాలని సూచించారు. సోషల్ మీడియా వాడకంలో అప్రమత్తంగా ఉండాలని, అపరిచితులపై నమ్మకం ఉంచవద్దని హెచ్చరించారు. మానవ అక్రమ రవాణా, మహిళా భద్రత, సైబర్ నేరాలు, పోక్సో చట్టం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఏ ఆపద వచ్చినా టోల్ ఫ్రీ నంబర్ 1930 లేదా షీ టీం వాట్సాప్ నంబర్ 8712658162 ద్వారా సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దేవేంద్ర, కానిస్టేబుళ్లు ఇర్ఫాన్, శ్రీనివాస్, భరోసా టీం సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

**- అదనపు కలెక్టర్ విజయలక్ష్మి**



అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని భూపాలపల్లి అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు, బుధవారం మొగుళ్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని లబ్ధిదారులను కోరారు. అనంతరం మెగుళ్లపల్లి ఎంజేపీ బీసీ వెల్ఫేర్ పాఠశాలను తనిఖీ చేశారు. డైనింగ్ కిచెన్ రూంలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. ఆమెవెంట ఎంపీడీవో సురేందర్ గౌడ్, ప్రిన్సిపాల్ శారద, పంచాయతీ కార్యదర్శి నరేష్ పాల్గొన్నారు.

# వర్షాలు, వరదల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**: కలెక్టర్ రాహుల్ శర్మ**

అక్షర దర్బార్, భూపాలపల్లి, అక్టోబర్ 29: జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల దృష్ట్యా జిల్లా యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. బుధవారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, వైద్య, విద్యుత్, వ్యవసాయ తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. నదులు, వాగుల్లో నీటి మట్టం పెరుగుతున్నందున అత్యవసర, సహాయక చర్యలు, ప్రమాద నివారణ చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. వాతావరణ శాఖ హెచ్చరికలను వెంటనే రైతులకు, ప్రజలకు చేరవేయాలని సూచించారు. రానున్న రెండు రోజులు మొంథా తుఫాన్ ప్రభావంతో భారీవర్షాలు కురిసే అవకాశ మున్నదని, ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని హెచ్చరించారు. వాగులు, చెరువులు దగ్గరికి వెళ్లవద్దని, రహదారులపై నీరు ప్రవహించే ప్రాంతాల్లో బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, శిథిల భవనాలు, పాఠశాలల్లో ఉన్నవారిని సురక్షిత ప్రదేశాలకు తరలించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి , సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





# రహదారుల వద్ద అలర్ట్ గా ఉండాలి

- **రవాణా పరంగా ఇబ్బందులు రావద్దు**
- **జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

అక్షరదర్బార్, జనగామ: భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. వాతావరణ శాఖ జిల్లాకి రెడ్ అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలను బుధవారం కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. హన్మకొండ - హైదరాబాద్ హై వే మార్గంలో గల రఘునాథపల్లి బ్రిడ్జి వద్ద వరద నీటిని పరిశీలించి వాటిని ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఉండాలని, ఆగకుండా తగు చర్యలు తీసుకుని రవాణా పరంగా ఇబ్బంది కలగకుండా చూడాలని పోలీస్, రెవిన్యూ, ఆర్ అండ్ బీ తదితర శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే జనగామ పట్టణంలో ఎక్కడ కూడా వర్షపు నీరు ఆగకుండా, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ రాజ మహేంద్ర



నాయక్, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సేవలకు కంట్రోల్ రూమ్

- **జిల్లా ప్రజలకు అందుబాటులో 24/7 కంట్రోల్ రూమ్ సేవలు**
- **హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

అక్షరదర్బార్, హనుమకొండ: భారీ వర్షాల నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ప్రజలకు అత్యవసర సేవల కోసం కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. మొంథా తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కంట్రోల్ రూమ్ ద్వారా సేవలను 24/7 పనిచేసే విధంగా కంట్రోల్ రూమ్ నెంబర్ 7981975495, టోల్ ఫ్రీ నెంబర్ 18004251115 ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుండి బయటకు రావొద్దని సూచించారు. వరదల కారణంగా అత్యవసర సేవల నిమిత్తం అందుబాటులోకి తీసుకువచ్చిన టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలని ఆమె ప్రజలను కోరారు.

## ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

- **జిల్లాలో భారీ వర్షాల పరిస్థితిపై అధికారులతో కలెక్టర్ స్నేహ శబరీష్ సమీక్ష**
- **రేపు జిల్లాలోని విద్యాసంస్థలకు సెలవు**

అక్షరదర్బార్, హనుమకొండ: భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పరిస్థితిపై బుధవారం జిల్లా అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలో వరద పరిస్థితులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మొంథా తుఫాను కారణంగా భారీ వర్షాలు ఉన్నందున అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ జిల్లాలోని వర్ష ప్రభావం స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. భారీ వర్షాల పరిస్థితులపై ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రాణ, ఆస్తి నష్టాలు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో వర్ష ప్రభావం, పరిస్థితి గురించి ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. ఎడతెరిపి లేకుండా మరిన్ని రోజులపాటు భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో అధికారులు విధినిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలన్నారు. తుఫాను వల్ల భారీ వర్షాలు కురుస్తున్నందున పాఠశాలలు, కళాశాలలకు గురువారం సెలవు ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగుర్ల

అక్షర దర్బార్, పరకాల: నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామానికి చెందిన కేశిరెడ్డి సరిత సాంబరెడ్డిల కుమార్తె నిధిరెడ్డి ఓం ప్రకాష్ రెడ్డిల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నాగుర్ల సంతోష్ రావు, బొంపల్లి నేతాజీ, మోహన్ రావు, శివాజీ పాల్గొన్నారు.

# పోలీసుల సైకిల్ ర్యాలీ

- **సైకిల్ రైడర్స్ లో జోష్ నింపిన సీపీ**

అక్షరదర్బార్, హనుమకొండ: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం హనుమకొండలో నిర్వహించిన సైకిల్ ర్యాలీలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తో పాటు, యువత, విద్యార్థులు, చిన్నారులు, వృద్దులు, పోలీసులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ర్యాలీలో వరంగల్ పోలీస్ కమిషనర్‌తో పాటు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ తదితరులు పాల్గొన్న ఈ సైకిల్ ర్యాలీని అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్, ఆదాలత్ సెంటర్, హన్మకొండ కలెక్టర్ కార్యాలయం నుంచి తిరిగి ఇదే మార్గం నుంచి నక్కల గుట్ట మీదగా పోలీస్ కమిషనరేట్ కార్యాలయానికి చేరు




కున్నారు. ఈ ర్యాలీలో వరంగల్ పోలీస్ కమిషనర్ సైక్లింగ్ రైడర్స్‌తో కలిసి పోలీస్ అమర వీరులకు జోహార్లు నినాదాలు చేస్తూ రైడర్స్ ను ఉత్సాహపర్చారు. అనంతరం ఈ సైకిల్ ర్యాలీలో పాల్గొన్న సైకిల్ రైడర్లకు పోలీస్ అధికారుల చేతుల మీదుగా సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి రోజు సైక్లింగ్ చేయడం ద్వారా మరింత ఆరోగ్యంగా వుండటంతో పాటు, రోజంతా ఉత్సాహంగా తమ విధుల్లో రాణించవచ్చని, ప్రతి ఒక్కరు సైక్లింగ్ కోసం కొద్ది సమయాన్ని కేటాయించడం ద్వారా ఆరోగ్య సమస్యలు దూరం కావచ్చని అన్నారు. పోలీస్ అమరవీరులను స్మరిస్తూ నిర్వహించిన ఈ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పోలీస్ అమరవీరుల కుటుంబాలతో పాటు, పోలీసుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ కమిషనర్, ఎన్పీడీసీఎల్ సీఎండీ మాట్లాడుతూ నిత్యం సైక్లింగ్ చేయడం ద్వారా మన ఆరోగ్యాన్ని పరి రక్షించుకోవచ్చని, సైక్లింగ్ చేయడం రోజు వారి అలవాటుగా మార్చుకోవాలని తెలిపారు. ఈ ర్యాలీలో అదనపు డీసీపీలు శ్రీనివాస్, ప్రభాకర్, బాలస్వామి, ఏసీపీ శుభం, ఏసీపీలు జితేందర్ రెడ్డి, నర్సింహారావు, అనంతయ్య, నాగయ్య, సత్యనారాయణ, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, ఏజె పెడల్స్ యాజమాన్యం, ట్రైసిటీ సైకిల్ రైడర్స్, పబ్లిక్ గార్డెన్స్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, నిట్ కళాశాల విద్యార్థులతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

# మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI NO.TELTEL/2022/81915